## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# ధాన్యం తూకంలో జాప్యం..



**ఆందోళన చెందుతున్న రైతులు**

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికే పరిమితం**

**పేరుకుపోతున్న ధాన్యం రాశులు**

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయి. ఇప్పటికే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మండలంలోని పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించినప్పటికీ తూకం వేయడంలో జాప్యం జరుగుతోంది. కొనుగోలు దారులు, అధికారుల నిర్లక్ష్యంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నార. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర పొందడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. గోనె సంచులు, హమాలీలు అందుబాటులో ఉన్నా ధాన్యం తేమ శాతం రాలేదంటూ తూకం వేయడం లేదు. రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించే పరిస్థితిలో తల్లడిల్లిపోతున్నారు. మరో పక్క వరుసగా భారీ వర్షాలతో ధాన్యం తడిసి ముద్దయి మొలకొలు వస్తున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలు కురవడంతో గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అనేక మంది రైతులను వర్షం భయం వెంటాడుతోంది. పగటిపూట ఎండలు, సాయంత్రానికి మేఘాలు కమ్ముకుని వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తమది అంటే తమది కాంటా పెట్టాలంటూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు ఈసారి ధాన్యం పోటెత్తడంతో ఎక్కడ చూసినా టార్పాలిన్లు కప్పిన ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తుండడంతో కొనుగోళ్లలో తీ వ్ర జాప్యం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, అకాల వర్షాల నేపథ్యం వం టి అనేక కారణాలతో రైతులు కొనుగోలు కేంద్రాలలోనే 2 0 రోజులుగా పడిగాపులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు తేమ సాకుతో నిర్వాహకులు ధా న్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారు. వాస్తవానికి నిర్ణీత తేమ 17 శాతానికి తక్కువగా ఉన్నా ధాన్యాన్ని కాంటా వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు కొనుగోళ్లు ప్రారంభించి ధాన్యం తూకం వేయాలని మండల రైతులు కోరుతున్నారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలి. దళారులను నమ్మి మోసపోవద్దు. కొనుగోలు కేం ద్రానికి తెచ్చిన ధాన్యం తడిసిన, మొలకెత్తిన మొ త్తం తూకం వేసి చి వరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

**వెంటనే తూకం ప్రారంభించాలి**



దొనుకుంటి అయిలయ్య, రైతు, చెర్లపల్లి(ఆర్),గంగాధరకొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి పదిహేను రోజులయ్యి ంది. ఇప్పటివరకు పట్టించుకున్న వారు లేరు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం అయ్యింది. ఇంకా వడ్లు తూ కం వేయడం లేదు. అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నం.పొద్దంతావడ్లన్నీనెరుపాలే,రాత్రికుప్పపొ య్యాలె. చాలా ఇబ్బంది పడుతు న్నం, అధికారులు తూ క ం ప్రారంభించి రైతులకు ఇబ్బందులుకలగకుండా చూడాలే.



## సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

**పత్తి కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పత్తి రైతులు సిసిఐకొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పత్తి కొనుగోళ్లు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సిసిఐ, మార్కెటింగ్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోసిసిఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయాసిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.సిసిఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ కార్యాలయాలు, రైతు వేదికల్లో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు సహాయం చేయాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో 42 మంది రైతుల నుంచి 852 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పిచంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సిసిఐ సిపిఒ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కలెక్టర్ కుమార్ దీపక్**

**ప్రజాపక్షం/మంచిర్యాల :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వంధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ.2,389, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2,369 మద్దతు ధర నిర్ణయించామని చెప్పారు. సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగానే మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లు అందించామని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ధాన్యం తడిచినట్లైతే వెంటనే సమాచారం అందించాలని, డ్రయ్యర్లు, క్లీనర్లను వినియోగించి కాపాడుకోవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడతో సహా అన్ని మౌలిక వసతులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసీల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడలు :డిసిఒ రామకళ్యాణి

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట్ :**ప్రతి ఏటా నిర్వహించినట్లుగానే ఈ విద్యా సంవత్సరం కూడా జోనల్ స్థాయి క్రీడలను ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు డిసిఒ ప్రిన్సిపాల్ రామకళ్యాణి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల మైదానంలో ఈ క్రీడలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. 11వ జోనల్ స్థాయిలో 15 పాఠశాలల విద్యార్థినులు ఈ క్రీడల్లో పాల్గొననున్నారని, ఒక్కో పాఠశాల నుండి 85 మంది చొప్పున అన్ని పాఠశాలల నుంచి సుమారు 1,275 మంది విద్యార్థినులు క్రీడల్లో పాల్గొంటారని, వీరికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## యుడైస్ ప్లస్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ



**ప్రజాపక్షం / కౌటాల:**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి గావుడే హన్మంతు ఆధ్వర్యంలో యుడైస్ ప్లస్‌పై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, జూనియర్ కళాశాలల యాజమాన్యానికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన సమగ్రమైన సమాచారం, తరగతి గదులు, మంచి నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆన్లైన్ వివరాలు, ప్రభుత్వం నుండి వచ్చే మౌలిక సదుపాయాలపై సంవత్సరానికి ఒకసారి యుడైస్ ప్లస్ రూపంలో నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. నానాజీ, బి. నారాయణ్ సింగ్, ఎన్. శ్రీనివాస్, మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధాన ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ఎంఐఎస్ లుల్లాజి, సిసిఓ సుమన్, సిఆర్‌పిలు ప్రకాష్, దేవన్న, లాలాజిలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం / కాగజ్ నగర్:**కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి 26 మంది హాజరయ్యారు. వారిలో 9 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులు అధైర్య పడవద్దని, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని, ఉచిత కంటి శిబిరాలను ప్రతి మంగళవారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్‌చార్జి గోపి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య



**ప్రజాపక్షం / నస్పూర్ :**జిల్లాలో 202526 సంవత్సరానికిగాను వరి ధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. జిల్లాలో మొత్తం 317 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, సుమారు 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలు, గ్రేడ్ ఏ రకానికి 2 వేల 389 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలకు తావు లేకుండా ప్రత్యేక అధికారులను నియమించామని ఆయన పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ నిర్దేశిత నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని ఆరబోసి, శుభ్రపరచి, వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద టోకెన్లు పొంది సకాలంలో విక్రయించాలని సూచించారు. సన్నరకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నంబర్లు 1967, 1800 4250 0333 లలో, కంట్రోల్ రూమ్ నం. 6303928682 లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్‌లోకి న్యాయవాదులు...


**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**బిఆర్ఎస్ పార్టీ విధానాలకు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి చేస్తున్న కార్యక్రమాలు, కార్యకర్తలపై చూపే అభిమానానికి ఆకర్షితులైన న్యాయవాదులు ప్రత్యూష, అనిత, నిఖిల్ మంగళవారంఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కోవలక్ష్మి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని, పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది శ్రీనివాసరావు, ఎరగటి సుధాకర్, నాయకులు రంగు మహేష్ గౌడ్, సంఘం శ్రీనివాస్, తోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**సిఎం సహాయనిధి పేదవారికి వరం**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదవారికి ఒక వరంగా ఉన్నదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నదని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ప్రజలకు అండగా నిలవడానికి, అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి భరోసా అని ఆమె పేర్కొన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన 26 చెక్కులను ఎంఎల్ఎ కోవ లక్ష్మి తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లో పేకాట..

### హెడ్ కానిస్టేబుల్‌తో పాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్ల నిర్వాకం



**ప్రజాపక్షం / చెన్నూరు:**ఎక్సైజ్ స్టేషన్నే పేకాట క్లబ్బుగా మార్చి గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న చెన్నూరు ఎక్సైజ్ కానిస్టేబుళ్ల నిర్వాకం ఆలస్యంగా వెలుగు చూసింది. సోమవారం రోజున రాత్రి ఎక్సైజ్ స్టేషన్ ను మూసేసి ఓ హెడ్ కానిస్టేబుల్‌తో సహామరో ఐదుగురు కానిస్టేబుళ్లు పేకాడుతున్న వీడియో సామాజిక మాధ్యమంలో చెక్కర్లు కొట్టడంతో ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది.అసాంఘీక కార్యకలాపాలను నిర్మూలించే భాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న వారే ఇలా పేకాట ఆడుతుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఎక్సైజ్ స్టేషన్‌లోనే ఈ వ్యవహారం సాగుతుందని, ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఎక్సైజ్ కార్యాలయాన్ని పేకాట క్లబ్‌గా మార్చిన సిబ్బందిని ఇప్పటికైనా ఉన్నతాధికారులు విధుల నుండి తొలగించాలని, మరోసారి ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై చెన్నూరు ఎక్సైజ్ సిఐ హరిని వివరణ కోరగా, విచారణ నిర్వహించి ఎక్సైజ్ స్టేషన్‌లో పేకాట ఆడుతున్న సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత అని, దీనిని నివారించడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని బెల్లంపల్లి ఎసి పి రవికుమార్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు భద్రతపై వార్డు కమిటీ ఏర్పాటు అవగాహన సదస్సును సిఐ కె. శ్రీనివాసరావు మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎసిపి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎసిపి రవి కుమార్, సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని వాహనదారులు కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మోటార్ సైకిల్ పైన వెళ్లే వారు హె ల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం క్షమించరాని నేరం అన్నారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడకం ప్రమాదాలకు కారణమవుతున్నాయని వివరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లు వాహన డాక్యుమెంట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. నిర్లక్ష్యం వల్ల జరిగే నష్టం పూడ్చలేనిదని, కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అనంతరం సిఐ శ్రీనివాసరావు రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞను చదివి అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బెల్లంపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌తోనే మెడికల్ కాలేజీ నిర్మాణం

### మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

**ప్రజాపక్షం/హాజీపూర్:**హాజీపూర్ మండలంలోని గుడిపేట్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న కొత్త మెడికల్ కాలేజ్ పనులను మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మంగళవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ భవిష్యత్తులో అనేక మంది వైద్యులను, ఆరోగ్య సిబ్బందిని తయారు చేసే కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్య కళాశాల నిర్మాణమంతా పూర్తిగా రాష్ట్ర బడ్జెట్ తోనే అవుతుందని, కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మెడికల్ కాలేజీలకు సహకరించలేదని పేర్కొన్నారు. వైద్య కళాశాల మంజూరు కావడంలో ఆనాటి మంత్రి హరీష్ రావు కృషి ఎంతో ఉందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాలురులకు, బాలికలకు ప్రత్యేక హాస్టల్ ని కూడా నిర్మించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బేరా పోచయ్య, దొమ్మటి అర్జున్, వెంకటేశ్వర్లు, తిరుపతి, మల్లేష్, భీమ లింగు, సురేష్ లు పాల్గొన్నారు.

## మండల స్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ పట్టణంలోని జెడ్‌పిహెచ్ఎస్ పెట్రోల్ పంపు పాఠశాలలో మంగళవారం టీ సాట్, తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎ ం ఫోరమ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీలలో వ్యాసరచనలో ఇక్రా ఫాతిమా (జడ్‌పిహెచ్ఎస్ పెట్రోల్ పంప్), క్విజ్ పోటీలో షేన్డే అక్షర (జడ్‌పిహెచ్ఎస్ చింతగూడ టీం), ఉపన్యాస పోటీలో గుగులావత్ అర్జున్ (జడ్‌పిహెచ్ఎస్ పెట్రోల్ పంప్) మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. విజేతలు ఈ నెల 10వ తేదీన జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజిహెచ్ఎం ఫోరం ప్రతినిధులు పరశ చంద్రమౌళి, తాటి రవీందర్, ఆర్‌బి ఉర్దూ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం రోజా రమణి, తిరుపతయ్య, రాజేశం, అనీస్ అహ్మద్, సుధారాణి, షహనాసుల్తానా,కిషన్ రావుపాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఆయాలపై చర్యలు..

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వా ఆయాలకు మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు సీడీపీవో శ్రీలత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఆయాల పనివిధానం,సమయపాలన,పౌష్టికాహారం,చిన్నారుల భద్రత పట్ల అవగాహన కల్పించారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వారిని కేంద్రంలో భద్రంగా చూసుకుని తల్లిదండ్రులకు అప్పగించాలని అన్నారు.పరిసరాల పరిశుభ్రత పాటించి కేంద్రం చుట్టూ గుంతలు,మురికినీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలను జాగ్రత్తగా చేసుకోవడంలో తల్లిదండ్రుల తరువాత కేంద్రంలో ఆయాల పాత్రనే కీలకమన్నారు.మెనూ ప్రకారం గర్భిణీ,బాలింతలు,చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.సమయపాలన పాటించని ఆయాల పట్ల శాఖ పరమైన సూపర్వైజర్లు శ్యామల,రాధ,సెహనాజ్,పర్వీన్,యుడీసీ పద్మరాణి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో హరిత కార్యక్రమం

**ప్రజాపక్షం / మందమర్రి :**ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా జిఎం సింగరేణి పాఠశాల విద్యార్థి విద్యార్థినులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతంలో సుమారు 130 పూల మొక్కలను నాటారు. ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, డిజిఎం (ఇ అండ్ ఎం) దూప్ సింగ్, డిజిఎం (ఎఫ్ అండ్ ఎ) ఆర్‌విఎస్ఆర్‌కె. ప్రసాద్, సివిల్ ఎస్ఇ రాము, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ , జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రవీణ్, అలాగే సింగరేణి పాఠశాల విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏకశిలా ఆంజనేయస్వామి ఆలయం వద్ద హోమం



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్మండలంలోని ఎస్ఎన్ఎజాతీయ రహదారి పక్కన గల బ్రాహమణపల్లి గ్రామ శివారులో గల ఏకశిలా ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం యజ్ఞ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి ఆర్యవైశ్య సంఘం భక్త బృందం ఆధ్వర్యంలో లక్ష వత్తుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సత్యనారాయణస్వామి వ్రతం, దామోదర వివాహం, అర్చనలు, ప రత్యేక పూజలు, అభిషేకం, హోమం కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లాలోని ఆయా గ్రామాలలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కిషోర్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## త్వరగా నిర్మాణాలు పూర్తిచేసి బిల్లులు పొందాలి



ప్రజాపక్షం/నిజాంసాగర్:ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసుకుని బిల్లులు త్వరగా పొందాలని నిజాంసాగర్ మండల అభివృద్ధి అధికారి శివ కృష్ణ అన్నారు. ఆయన మండలంలోని మల్లూరు గ్రామంలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారుల స్థలంలో ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టారు. నిర్మాణాలకు వెను వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని సూచించారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ అనిత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం నిలిచిపోయిన సేవలు

## 6గంటల పాటు విద్యుత్ నిలిచిపోయినా పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/నిజామాబాద్:మండల కేంద్రంలో 6 గంటల పాటు విద్యుత్ నిలిచిపోయిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. వివరాలిలా ఉన్నాయి. ఇందల్వాయి మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్‌కు 6 గంటల పాటు అంతరాయం కలగటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ నిలిచిపోవటంతో వివిధ గ్రామాల నుంచి తహసీల్దార్, ఎంపిడిఒకార్యాలయాలతో పాటు మండల కేంద్రంలోని ఆన్‌లైన్ సెంటర్లు, మీసేవా సెంటర్లలో సేవలు నిలిచిపోవటంతో అవస్థలు పడాల్సి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రభుత్వ కార్యాలయాలు మూసివేసే సమయానికి కూడా విద్యుత్ పనులు పునరుద్ధరించకపోవటం ఏంటని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బూత్‌లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి :కలెక్టర్




ప్రజాపక్షం/నిజామాబాద్ :గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారిగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియలో భాగంగా 2002 ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయటం జరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు తోడ్పాటునందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లకు నియోజకవర్గ స్థాయిలో పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమిస్తూ బూత్‌లెవల్‌లో కూడా ఏజెంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈనెల 11 వరకు బిఎల్ఎల నియామకాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. డ్రాఫ్ట్ రోల్‌లో ఏవైనా లోటుపాట్లుంటే వాటిని పరిశీలించి సవరించటం జరుగుతుందన్నారు. కాగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ అవసరమున్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించటం, కొత్త వాటిని ఏర్పాటు చేయటం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ధన్వాల్, విజయేందర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో అమలు చేయాలి



ప్రజాపక్షం/నిజామాబాద్ :బిసిలకు 42 శాతం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో అమలు చేయాలని రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని ధర్పల్లి మండల బిసి , ఎస్‌సి, ఎస్‌టి జెఎసి నాయకులు మహిపాల్ కోరారు. మంగళవారం ధర్పల్లి మండల కేంద్రంలోని బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి నాయకులు మహిపాల్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేయాలి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ప్రకటించిన బిసి సబ్‌ప్లాన్ నిధులను బీసీ విద్యా, ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే 40000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని హామీలను పూర్తిగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు నర్సయ్య, ప్రశాంత్, కిషన్, జాలం, బాలయ్య, నజర్, మల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు.

# బిసిలకు రిజర్వేషన్ల అమలు చేయాలి



ప్రజాపక్షం/భీమ్‌గల్ :రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో 9వ షెడ్యూల్‌లో ఈ బిల్లును చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జెఏసి నాయకులు డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశామన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉపవర్గీకరణ చేయాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్లో ప్రభుత్వంబిసి సబ్ ప్లాన్ నిధులను బిసి విద్యా, ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం తక్షణమే రూ.40000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని హామీలను పూర్తిగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ నాయకులు రాజేశ్వర్, బాలరాజు, జగన్, నారాయణ, లింబాద్రి,మురళి, శ్యామ్, సుధాకర్, జోసెఫ్, మహేష్, బాబన్న, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలి



ప్రజాపక్షం / నస్పూర్:మంచిర్యాల జిల్లాలోని 16 మండలాల నుంచి గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా చెడిపోయి, ప్రమాదకరంగా మారాయని, వీటిని తక్షణమే మరమ్మతులు చేయించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశానుసారం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నాయకులు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యకు వినతిపత్రం సమర్పించారు. రహదారులు గుంతలు పడి ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు జరగకుండా రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, నాయకులు రమేష్, అమీరిశెట్టి రాజ్ కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, సుమన్ యాదవ్, చిరంజీవి, శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దొంగల బీభత్సం రైతుపై కత్తులతో దాడి..



ప్రజాపక్షం/నేరడిగొండ:నేరడిగొండ మండలంలోని చించోలి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సీడం రవి(30) అనే వ్యక్తిని దొంగలు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచరని తెలిపారు .గ్రామంలో ఉన్న పశువులను దొంగిలించడానికి గ్రామంలోకి ప్రవేశించారని వాళ్ళు వచ్చిన చప్పుడు విని బయటకు వెళ్లి చూడగా రవికి చెందిన ఎద్ద జతను దొంగిలించే ప్రయత్నం చేశారని దాన్ని అడ్డుకున్నందుకు ఆయనపై కత్తులతో దాడి చేశారని తెలిపారు.ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు.ఆయనను అంబులెన్స్ ద్వారా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.

# ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసిన ముత్యాల సునీల్ కుమార్

ప్రజాపక్షం/మోర్తాడ్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమితులై బాధ్యతలు తీసుకోబోతున్న బోధన్ ఎంఎల్ఏ పి.సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ కలిసి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, జిల్లా కాంగ్రెస్ కిసాన్ ఖేతు ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ముని మాణిక్యం, అజయ్‌పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో విప్లవోద్యమాలను నిర్మిద్దాం

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

ప్రజాపక్షం/మోర్తాడ్:సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ మోర్తాడ్, ఏరుగట్ల, సంయుక్త మండలాల కమిటీ నాయకత్వాన పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అమరవీరుల సంతాప సభ మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. సంతాప సభకు సంయుక్త మండల కార్యదర్శి జి.కిషన్ అధ్యక్షత వహించగా సిపిఎంఎల్ మాస్‌లైన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నాయకులు ఎస్.సురేష్ కమ్మర్‌పల్లి మండల పార్టీ కార్యదర్శి బి.అశోక్, జి.కిషన్ లు మాట్లాడారు. గత 58సంవత్సరాల నుంచి భారత కమ్యూనిటీ విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారని, భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులందరికీ నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా రాయల రావన్న, డివి కృష్ణ అన్న యాదగిరి అన్నల ఫోటోలకు దండలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశంలో మండల నాయకులు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గంగ పోసాని, రాములమ్మ, పద్మా, రెడ్డి, సాయన్న, ఎర్రక్క పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలో ఇఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/బోధన్:బోధన్ మండలంలో పనిచేస్తూ ఈఎస్ఐ కట్ అవుతున్న కార్మికుల సౌకర్యార్థం బోధన్ పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ రాష్ట్ర నాయకులు మల్లేష్ డిమాండ్ చేశారు. బోధన్ పట్టణం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన నిజామాబాద్ జిల్లా ఈఎస్ఐ మేనేజర్ సురేందర్ ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. బోధన్ మున్సిపాలిటీలో పని చేస్తున్న 166మంది కార్మికులకు ఈఎస్ఐ కట్ అవుతుందన్నారు. కార్మికులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంగణంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉంటున్నారని తెలిపారు. కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా పట్టణ కార్మికుల కోసం బోధన్ పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. శానిటేషన్ జవాన్ గోపి, శివ గంగాధర్, లాలయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లో మండలస్థాయి క్విజ్ పోటీలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** టీఎస్‌జీహెచ్ ఎంఏ, టీశాట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న వ్యాసరచన, వకృత్వ, క్విజ్ మండలస్థాయి పోటీలు మంగళవారం నిజాంసాగర్ మండ లకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వ హించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుండి 6గురు చొప్పున విద్యార్థులు పాల్గొని వారిలో ఒకరు వ్యాసరచన పోటీలో, మరొ కరు వకృత్వ పోటీలో, మరో నలుగురు క్విజ్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉప న్యాసం పోటీలో జడ్పీహెచ్‌ఎస్ మల్లూర్ విద్యార్థిని మీనాక్షి మొదటి స్థానం, అచ్చం పేట్ విద్యార్థి ప్రశాంత్ ద్వితీయ స్థానం, వడ్డే పల్లి రిషిధావన్ తృతీయస్థానం సాధించారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలో అచ్చం పేట్ ప్రశాంత్ ప్రథమస్థానం, నిజాంసాగర్ అల్పీనాఆనం ద్వితీయ స్థానం, మల్లూరు రమ్య తృతీయ స్థానం సాధించారు. క్విజ్ పోటీలో ప్రథమస్థానం మల్లూర్ రోహిత్‌కు మార్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు వెంకటేశం, జోసెఫ్, హన్మంత్, రవీంధర్, మొయినొద్దీన్ తదితరులు పాల్గొ నగా కె.భాస్కర్‌గౌడ్, ఎస్.రాజు సార్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## రోడ్డు భద్రతపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/పిట్లం :** పిట్లం మండలంలోని గద్దగుండుతాండా, చిన్నకొడప్‌గల్, ధర్మారం గ్రామాల పరిధిలో గల 161 జాతీయ రహదా రులపై, సర్వీసు రోడ్లపై ధాన్యం ఆరబెట్టుకుం టున్న అన్నదాతలకు పిట్లం ఎస్సై వెంకటరావు పాటిల్, నేషనల్ హైవే టోల్ ఇంచార్జీ రాజ్‌కు మార్‌లు మంగళవారం అవగాహన కల్పిం చారు. వారు మాట్లాడుతూ వడ్లు, మొక్కజొ న్నలు, జొన్నలు, ఆయా రకాల ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టరాదని, మన అవసరాల కొరకు మరొ కరి కుటుంబంలో విషాదాన్ని నింపరాదని సూచిస్తూ రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు పరామర్శ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారా యణ ఇటీవల మరణించారు. మంగళవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయ కులు హైదరాబాద్‌కు వెళ్లి మాజీ మంత్రిని పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటం ఎదుట నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర నాయకురాలు మూల విజయా రెడ్డి, మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, రామగుండం ప్రాంత పట్టణ శాఖల అధ్య క్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి ఉన్నారు.

## వాహనాల వేలంపాట

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు 5న ఉదయం 11గంటలకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భీమ్‌గల్‌లో వివిధకేసులలో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలకు సంబంధించి వేలంపాటు నిర్వహించబడుతుం దని ఎస్సై మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. వేలం పాటలో పాల్గొనాల్సిందిగా ఎక్సైజ్ సిఐ వేణుమాధవ్ తెలిపారు.

## విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలి

యుఎస్‌ఎఫ్‌ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, తిరుపతి

**ప్రజాపక్షం/మంచిర్యాల :** రాష్ట్రవ్యా ప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షి ప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం తక్షణమే విడు దల చేయాలని, లేదంటే ప్రజాభవ న్‌ను ముట్టడిస్తామని యూఎస్‌ఎఫ్‌ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు మల్లేష్, తిరుపతిలు అన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు చేప ట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు మద్దతుగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల పట్టణ కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో మంగళ వారం యూఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే విద్యాసంస్థల యాజమాన్యా లతో చర్చలు జరిపి విద్యార్థులు చదువు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, దాదాపు రూ.800 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న బకా యిలను విడుదల చేయడంలో ముఖ్య మంత్రి సమీక్షలు జరపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థు లకు స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల ఉన్నత చదువులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వా నికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ విద్యారం గంపై లేకపోవడం బాధాకరమని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని, ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అల్లం సాయి తేజ, యూఎ స్‌ఎఫ్‌ఐ నాయకులు సోగాల చంద్రశే ఖర్, కోల రాజేందర్, బోర్లకుంట వినయ్ పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

**ప్రజాపక్షం/రుద్రంగి :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రానికి చెందిన మర్రిపెల్లి సతీష్ అనే వ్యక్తి ఉపాధి కోసం గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశానికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో హార్ట్ ఎటాక్ వచ్చి గత నాలుగు రోజుల క్రితం మస్కట్ దేశంలో మరణించాడు. గుండెపోటుతో సతీష్ మరణించిన సమా చారం కుటుంబ సభ్యులకు తెలియడంతో అతని భార్య, కొడుకు, కూతురు ఆర్తనాదాలు మిన్నంటాయి. మంగళ వారం సతీష్ మృతదేహం స్వగ్రామానికి చేరడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన భర్త గల్ఫ్ వెళ్లి అప్పులు తీర్చి క్షేమంగా ఇంటికి తిరిగివస్తాడు అనుకున్న సతీష్ భార్యకు కన్నీళ్లే మిగిలాయి. అలాగే తమ నాన్న క్షేమంగా ఇంటికి వస్తాడు అని ఎదురుచూసిన సతీష్ పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది.



తండ్రి శవపేటికపై చిన్నారులు రోదించిన తీరు చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. గల్ఫ్‌లో మరణించిన సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా, దాతలపరంగా ఆదుకోవా లని కోరారు.

## రాజన్న సేవలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ

**ప్రజాపక్షం/వేములవాడ :** వేముల వాడ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ దంపతులను, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామిని వనిత, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేముల స్వరూపకు పట్టణ మహిళ కాంగ్రెస్ తోట లహరి, అనం తరం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్య క్షురాలు సుగుణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు



గ్యారంటీల వల్ల తెలంగాణ మహిళా సోదరీమణులు చాలా ఆనందంగా ఉన్నారని, రానున్న జూబ్లీహిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని మహిళా మణుల సపో ర్టుతో భారీ మెజారిటీతో గెలుపొందు తారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆమె వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప, వేముల వాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు తోటలహరి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సత్యనారాయణ వ్రతాలు

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్ట ణంలోని శ్రీ చక్రేశ్వర ఆలయంలో కార్తీక మాసం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం 108 జంటలకు శ్రీ చక్రేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో రాములు ఆధ్వ ర్యంలో పూజ సామాగ్రితో శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతా పీటలు ఏర్పాటు చేయగా 72జంటలతో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గణేష శర్మ వేద మంత్రోచ్చరణల నడుమ శ్రీ సత్యనా రాయణ స్వామి కథను వివరిస్తూ వ్రతాలను నిర్వహించారు. అనంతరం కార్తీక మాసం ఏకాదశి యొక్క విశిష్ట తను భక్తులకు వివరించారు. కార్తీక మాస ఏకాదశి రోజున పరమ శివుడు, శ్రీ మహా విష్ణు దేవుళ్లు కలిసే పర్వ



దినం అని ఇలాంటి రోజు దేవాలయా లకు వెళ్లి దైవ దర్శనం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయని తెలి పారు. వ్రతం నిర్వహించిన జంటలు కార్యక్రమ అనంతరం శివయ్యను దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. పూజ కార్యక్ర మంలో పాల్గొన్న దంపతులకు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మహేష్ మహారాజ్, శివ కుమార్, హరికాంత్ చారి దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇవిఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోని ఇవిఎం గోడౌన్‌ను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మంగళవారం సందర్శిం చారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సంద ర్శన జరిపారు. ఇవిఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఇవిఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఫైర్ ఆఫీసర్ శంకర్, ఎన్నికల విభాగంపర్యవేక్షకులు ధన్వాల్, సిబ్బంది సాత్విక్, విజయేందర్‌రెడ్డి ఉన్నారు.

## ముడి సరుకుల సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని వివిధ ట్రేడ్స్‌లో అవసరమైన ముడి సరుకులు సరఫరా చే సేందుకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఈ.సురేందర్ తెలిపారు. 196 అంశాలకు సంబం ధించి రూ.6.48 లక్షలతో ముడి సరుకులు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ముడి సరుకులు ఒకే ప్యాకేజీలో సరఫరా చేసేందుకు ఆసక్తి గల సంస్థల నుంచి కొటేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలి పారు. ఇతర వివరాలకు రామగుండం ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ కార్యాల యంలో సంప్రదించి తమ కొటేషన్లు అందజేయాలని ఆయన కోరారు.

## చేపూర్‌లో ఘనంగా భీమన్న దేవుని ఊరేగింపు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని చేపూర్ గ్రామంలో ఆదివాసి నాయకపోడ్ కులస్తులు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే వారి కులదైవం భీమన్న దేవుని కళ్యాణం కార్తీక్ పౌర్ణమి రోజు నిర్వహి స్తారని అందులో భాగంగానే మంగళవారం భీమన్న దేవుని గదలను, వదలను గ్రామ పుర వీధులలో సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకపోడ్ కులస్తులు పాల్గొని దేవుని గదలను కులస్తుల ఇళ్లలోకి గదలను బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామ శివారులోని గోదావరి నదిలో గదలను జలాభిషేకం చేయించామన్నారు.



## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

### బోనంతో బారులుదీరిన భక్తులు

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తు లతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదై వమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి.

## సౌకర్యాల కల్పనకై సింగరేణి అధికారులకు విజ్ఞప్తి

ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని ఆర్జీ1 ఏరియా పరిధిలోని ఒసిపి5 ప్రభావిత ప్రాంతమైన 33వ డివిజన్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని సింగరేణి అధికారులకు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సింగరేణి ఎస్టేటూ జీఎం చంద్రశేఖర్, డీజీఎం(సివిల్) వరప్రసాద్, సెక్యూరిటి ఆఫీసర్ వీరారెడ్డిలు డివిజన్‌ను సందర్శించారు. కాలనీలో మూతపడిన సెక్టార్2 కమ్యూనిటిహాల్‌ను మినీ బ్యాంకెట్ హాల్‌గా మార్చాలని, పార్కు నిర్మించాలని, పాడైన రోడ్లను పునర్నిర్మించాలని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాని అధికారులను కోరినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఎర్రల రాజయ్య, శ్రీనివాస్, ఉదయ్‌లు తెలిపారు.

# సింగరేణి కళారత్నం రాధాకృష్ణకు సత్కారం



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని ప్రాంత సింగరేణి క్రీడా, కళాకారుడు, ఆర్జీ3 ఏరియా ఓసిపి1 కన్వేయర్ ఆపరేటర్ అయిన కొంగ్ర రాధాకృష్ణను మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా పలువురు కళాకారులను అధికారులు సన్మానించారు.
ఈ సందర్భంగా 1992లో ఉద్యోగంలో చేరిన నాటి నుంచి రాధాకృష్ణ క్యారంబోర్డు, టెన్నిస్, హాకీ క్రీడాకారుడిగా కోల్ ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొని పల పతకాలు సాధించారు. కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొని లలిత గీతాలు, గజల్ గాయకుడిగా ప్రతిభ చూపి పతకాలు గెలుపొందారు. ఇటీవల మందమర్రి ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కళాకారులు చంద్రపాల్, బత్తుల రమేష్, అల్లం రమేష్, కెవిఎల్ ఎన్.ప్రసాద్, సంగ రాజసమ్మయ్య, వాసాల రమేష్, తాళ్లపల్లి నారాయణ, అడిచర్ల శ్రీనివాస్, కుమారస్వామి, ఓదెలు, కాసిపాక రాజమౌళి, అంజన్న, రాయమల్లు, కట్ట రాజు, మల్లి, సిరిపురం శ్రీనివాస్, మేడ మల్లేష్, దేవయ్యలు పాల్గొన్నారు.



## రేణిగుంట బస్సు బాధితులకు జాగృతి పరామర్శ

ప్రజాపక్షం/కరీంనగర్ : తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామం వద్ద తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతున్న 15 మంది క్షతగాత్రులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పరామర్శించారు. ఇటీవల ఆర్టీసీ బస్సుల ప్రమాదాలతో చాలా మంది తమ ప్రాణాలను కోల్పోగా అనేక మంది గాయపడి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి దూరమైతే దయనీయ పరిస్థితుల్లో ఆ కుటుంబం రోడ్డున పడుతుందని వాపోయారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లపై ఒత్తిడి చేసి అదనపు డ్యూటీలు వేస్తూ టార్గెట్ పెట్టి బస్సులు నడిపించడం మూలంగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాకు చెందిన రవాణాశాఖ మంత్రి గాయపడిన వారిని ఆదుకోవాలని కోరారు. జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్, గొల్లపల్లి రత్నాకర్, హుస్నాబాద్ రాజ్‌కుమార్, కొత్తూరి రఘు, దుర్శెట్టి లక్ష్మణ్, హుస్సేన్ తదితరులున్నారు.

## రాష్ట్రంలో బిఆర్ఎస్‌తోనే సుపరిపాలన!

ప్రజాపక్షం/గోదావరిఖని : తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీతోనే సుపరిపాలన లభిస్తుందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని రామగుండం, మంథని మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధూకర్‌లు అన్నారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్‌లో వారు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, ముల్కల కొమురయ్య, బండి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, క్రాంతి, భాను, శ్రీను, హేమంత్, మహేష్‌లు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/గోదావరిఖని : కరీంనగర్ మెడి కవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని ఓల్డ్ సిఎస్‌పిలో సింగరేణి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆస్పత్రి వైద్యులు హర్షిత్ 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బిపి, ఈసీజీ పరీక్షలు చేసి రోగనిర్ధారణ గురించి చెప్పారు. ఈ సందర్భంగా మెడి కవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తమ ఆస్పత్రిలో పండుగలు, సెలవులకు సంబంధం లేకుండా 24 గంటలు వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ శిబిరంలో దివాంగర్‌సింగ్, అనిల్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగొని హరీష్, రమేష్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టండి

-వీర్నపల్లి ప్రధాన రహదారిపై హెచ్చరిక బోర్డులు లేక తరచూ ప్రమాదాలు

ప్రజాపక్షం/వీర్నపల్లి : మండల కేంద్రం నుండి ఎల్లారెడ్డిపేట వరకు గల ప్రధాన రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ సోషల్ మీడియా ద్వారా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి వెంబడి ప్రమాదకర మలుపుల వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేవని, చెట్ల కొమ్మలు రోడ్లపైకి రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించడం ఇబ్బందికరంగా ఉందని అలాగే రాత్రి పూట ఎలుగుబంట్లు, అడవి పందులు వాహనదారులకు అడ్డు రావడం వలన కూడా ప్రమాదాలు జరుగున్నాయని అన్నారు. ప్రమాదకరమైన మలుపుల వద్ద , అడవి జంతువులు తిరిగే చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు జరిగిన తరువాత బాధపడే దానికంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మండల ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



## వాహన పూజలో మండల అధ్యక్షులు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ కొనుగోలు చేసిన నూతన వరి కోత మిషన్(చైన్ ట్రాక్) పూజా కార్యక్రమం హనుమాన్ ఆలయంలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మచ్చుపేట గ్రామ మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




## కార్తీక పౌర్ణమి దీపారాధనలో పాల్గొనాలి

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా విశ్వకర్మలందరు ఐక్యతతో నిర్వహించే దీపారాధనలో పాల్గొనాలని విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నర్సింహచారి తెలిపారు. మంగళవారం శ్రీరాంపూర్, నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వకర్మకు చెందిన ఐదు కులాల బాంధవులు కార్తీక మాసం రోజున ఐక్యతతో పాల్గొని సిసిసి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన గల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో దీపారాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశ్వకర్ములు అందరూ కలిసి నర్సింహ చారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ చారి, కొత్తూరి రాజమౌళి, ఉప్పుల సత్యనారాయణ, ఊట్ల చంద్రమౌళి, వనం తాల గురువయ్య పాల్గొన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాజీయే రాజమార్గం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత




ప్రజాపక్షం/వేములవాడ టౌన్: ఈనెల 15న ఏర్పాటు చేసే స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత అన్నారు. సోమవారం వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు హాల్లో లోక్ అదాలత్ పై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయబడే కేసులను న్యాయవాదులు, పోలీసులు గుర్తించి లోక్ అదాలత్‌తో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాధిక జైస్వాల్, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి పట్టణ, రూరల్ సిఐలు బి. వీర ప్రసాద్, శ్రీనివాస్, పలు పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ఓ లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్గాం నూతన ఎంపిడిఓకు సన్మానం

ప్రజాపక్షం/గోదావరిఖని : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల నూతన ఎమ్పీడీవో వేముల సుమలతను మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్పీడీవోకు వారు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ మద్దీ తిరుపతిగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూల లింగయ్య, గాదె సుధాకర్, భూక్య శారద, శంకర్ నాయక్, కొత్తపల్లి రాజు, మద్రి రాజ్‌కుమార్, దాసరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థినికి సేవాస్ఫూర్తి సాయం



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగరపాలక 41వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన మెడిసిన్ విద్యార్థిని జి.సాయి సుదీక్షకు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ రూ.2వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యార్థిని చదువు కోసం గత 45 మాసాలుగా ప్రతి నెల రూ.2 వేలు అందజేస్తున్నట్లు మల్లేష్ తెలిపారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని తండ్రి అనిల్‌కుమార్‌కు చెక్కు అందజేసినట్లు తెలిపారు. వైద్యురాలు కావాలనే సుదీక్ష కలను నెరవేర్చేందుకు ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఈ ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నామన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ



**ప్రజాపక్షం/ముత్తారం :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని ఎస్సై రవికుమార్ తెలిపారు.ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎస్సై ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్ష పడేలా చేయవచ్చన్నారు. స్థానికుల సహకారంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు శంకర్, హుస్సేన్, రాజేందర్ కుమార్, లింగమూర్తి, రాము, గణేష్ తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల సాయి గణేష్ పదవ తరగతి, ఎస్ సాత్విక్ 9వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడి లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ,సతీష్,మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలును సందర్శించిన ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ ను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వి.రమణారావు సందర్శించారు. సందర్శనలో పిల్లల హాజరు శాతం, వివిధ రకాల రికార్డులను, ప్రాక్టికల్ ల్యాబ్ లను పరిశీలించారు.ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధన విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ పరిశీలిన



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 20252026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.ఆ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ డెస్క్ లు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జే జే థెరిసా తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ నిరూపణలో జిల్లా పోలీసుల విశేష కృషి

### నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** నేరనియంత్రణ,న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబర్ కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 71 కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో 82 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని పేర్కొన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరనీ,పోలీసులు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నామని క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదనీ అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు.జిల్లాలో మహిళలపై నేరాలు,మద్యం, గంజాయి,దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు,సీఐలు,ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ,తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని, ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే, బిజెపి నేతలను కలవడంలో మతలబేంటి?


**ప్రజాపక్షం/కొత్తపల్లి:** అర్బన్ బ్యాంకు చైర్మన్గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ ప్యానెల్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లా లేనట్లా? స్పష్టం చేయాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్రెడ్డి డిమాండ్ చేశారు. కర్ర రాజశేఖర్తో పాటు తామంతా కాంగ్రెస్ ప్యానెల్ డైరెక్టర్లమని ప్రకటించాలని సవాల్ విసిరారు. అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ డైరెక్టర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్ను కలవడం అభినందనీయమన్నారు. కాగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిజెపి నేతల వద్దకు కర్ర రాజశేఖర్, డైరెక్టర్లు కలవడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీతో కర్ర రాజశేఖర్ ప్యానెల్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని అనైతిక చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయంలో జోక్యం చేసుకుని కర్ర వైఖరిపై వివరణ తీసుకోవాలని కోరారు.

# గోదావరి నదీ స్నానాలలో జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :** గోదావరి నదిలో స్నానాలాచరించే భక్తులు పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి తెలిపారు. మంగళవారం పాత్రికేయులతో సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ..గోదావరి నదీ స్నానాలకు వచ్చే భక్తులు నదిలో లోతైన ప్రాంతాలలో స్నానాలకు ఉపక్రమించవద్దని సూచించారు.చిన్నపిల్లలు, వృద్ధులు పెద్దల పర్యవేక్షణలో నదిలోకి దిగాలని,అలాగే మద్యం సేవించి నీటిలోకి దిగవద్దని సూచించారు. స్థానిక పోలీసులు, రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది సూచనలు పాటించాలని,ఘాట్లు తీర ప్రాంతంలో వాహన పార్కింగ్,రోడ్డురవాణా సూచనలు పాటించాలన్నారు.విలువైన వస్తువులైన నగలు,మొబైల్ ఫోన్లు నది వద్దకు తీసుకురావద్దని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనబడితే 100 లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. క్షేత్రానికి వచ్చే భక్తులు, యాత్రికులు పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని సీఐ రాం నర్సింహారెడ్డి కోరారు.

## అనారోగ్యంతో నిరుపేద మహిళ మృతి



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన సోమవారపు రజిత 38 సంవత్సరాలు గల మహిళా అనారోగ్యంతో మృతి చెందినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురైన రజితను హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు అందించారు. వైద్యం పొందిన రజిత ఇటీవల ఓడేడు గ్రామానికి తీసుకువచ్చారు. ఇంటికి వచ్చిన రజిత ఆరోగ్య పరిస్థితి సోమవారం రాత్రి విష మించడంతో గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందించే ప్రయత్నంలోనే మృతి చెందినట్లు మృతురాలి బంధువులు తెలిపారు. కాగా మృతురాలికి భర్త ఓదెలు ఒక కుమారుడు ఉన్నారు. అనారోగ్యంతో నిరుపేద మహిళ మృతి నిరుపేద కుటుంబానికి చెందిన రజిత కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, ముస్కే సదానందం, నాగుల గణేష్ అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, సంపత్ రావు, రాజనర్సుతో పాటు తదితరులు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

### ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను యువత వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొన్నారని, కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం , ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ గెజిటెడ్ ప్రదానోపాధ్యాయుల సంఘం అధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు ప్రతిభ పోటీలు ఉపన్యాసం, వ్యాసరచన,క్విజ్ పరీక్ష నిహించడం జరిగింది.ఈ పోటీలలో ఉపన్యాస విభాగంలో ప్రథమ స్థానంలో అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం.సిరిచందన, వ్యాచరచన పోటీల్లో కే. రమ్య ఓడేడు ప్రభుత్వ పాఠశాల అలాగే క్విజ్ పోటీల్లో బి. అభిలాష్ జడ్.పి.హెచ్.ఎస్ పోతారం పాఠశాలకు చెందిన విద్యార్థి మొదటి స్థానాన్ని సాధించారు. ఈ పోటీలలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీకి అర్హత సాధించినందుకు మండల విద్యాధికారి హరిప్రసాద్ అభినందిస్తూ విద్యార్థులకు ప్రశంస పత్రం తోపాటు దళిత దర్శిని పాఠ్యపుస్తకాలను బహుకరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పద్మావతి, రాజేందర్, సంతోష్ తోపాటు వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నదిలో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని గోదావరి నదిలో (గంగా) స్నానానికి వెళ్లి గల్లంతైన రావికంటి సాయి (30) మృతదేహం అన్నారం బ్యారేజీ సమీపంలో దొరికింది. వివరాల్లోకి వెళ్తే సాయి సోమవారం ఉదయం గోదావరిలో స్నానం చేస్తున్న తరుణంలో నీటిలో మునిగిపోయాడు. సమాచారం తెలుసుకున్న మంథని పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సోమవారం అర్ధరాత్రి వరకు గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు.మంగళవారం ఉదయం అన్నారం బ్యారేజి వద్ద గుర్తు తెలియని మృతదేహం తేలినట్లు సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ అయింది. దీంతో మృతుని బంధువులు వెళ్లి అది సాయి మృతదేహంగా గుర్తించారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడి రిమాండ్

**ప్రజాపక్షం/ధర్మపురి :** గొడ్డలితో వ్యక్తిపై దాడి చేసి చంపేందుకు యత్నించిన పందిరి భీమయ్యను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.ఎస్సై ఉదయ్ కుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రామయ్యపల్లె గ్రామానికి చెందిన పరమాల భీమయ్యపై అదేగ్రామంలో నివసిస్తున్న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కు చెందిన పందిరి భీమయ్య ఈనెల 1న జరిగిన గొడవలో గొడ్డలితో దాడిచేసి చంపడానికి ప్రయత్నించాడు.దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రామయ్యపల్లె లోని బత్తిని మల్లవ్వ ఇంట్లోనున్న దాక్కున్న పందిరి భీమయ్యను మంగళవారం అదుపులోకి తీసుకుని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## షాట్ పుట్‌లో ఐశ్వర్యకు బంగారు పతకం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా మగ్గిడి కళాశాల విద్యార్థిని ఆర్.ఐశ్వర్య అండర్ 19 అథ్లెటిక్స్ పోటీలలో షాట్ పుట్ విభాగంలో విజేతగా నిలిచి బంగారు పతకం గెలుచుకుంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ఉమ్మడి జిల్లా అండర్ 19 షాట్ పుట్ పోటీలలో విజేతగా నిలిచిన ఐశ్వర్య ఈనెల 5,6 తేదీలలో హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనుంది.ధర్మపురి మండలం మగ్గిడి ఆదర్శ కళాశాల లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఐశ్వర్యను కళాశాల ప్రిన్సిపాల్ పద్మ,వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ తమ్మిడి రాజేందర్ లు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**ఎఫ్‌డిఎన్‌ఎఫ్ స్విట్జర్లాండ్ సౌజన్యంతో ఉమెన్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా యుపిఎస్ చామనపల్లి పాఠశాలలో ఆర్ఓ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో తోడ్పాటు అందించిన ఉమెన్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ జమున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విధ్యార్థిని విధ్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు అందించడమే సొసైటీ లక్ష్యమని తెలిపారు. పాఠశాలలో ఆర్‌వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించిన జమునకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, ఉపాధ్యాయులు బుర్ర నాగరాజు, శ్రీనివాస్, రమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి గిట్టుబాటు ధరలను పోందాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. ఈసందర్భంగా వేములకుర్తి గ్రామంలో యామపుర్ సహకారసంఘ అధ్వర్యంలో వరిదాన్యం కోనుగోలు కేంద్రం ఎర్పాటు చేయగా ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు స్థానిక నాయకులు రైతులతో కలిసి కోనుగోలు కేంద్రంను ప్రారంభించారు. రైతులు ఆర్ధిక ఎదగటం తోపాటు, వారు పండీచిన పంటను వారే నేరుగా విక్రయించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోనుగోలు కేంద్రలను ఎర్పాటు చేసిందన్నారు.తమ ధాన్యాన్ని దళారులకు అమ్మీ మెస పోకుండా ఎ గ్రేడ్ ధర 2320,బిగ్రెడ్ ధర 2300 క్వింటాలుకు పోందలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, విండో డైరెక్టర్ లు గడ్డం శంకర్ రెడ్డి, దోనికెన రాజేష్, మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, నాయకులు పెంట లింబద్రి,అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న,రావుల గణేష్,తరి రామనుజం,బోరిగాం మహేష్, దుంపెట మహేష్, రాధరపు ప్రకాష్, గోపు రాజేంధర్,నాయిని గంగాధర్ ,విండో సిఈఓ నేమురి మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వోపా హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కట్ట నాగభూషణాచారి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడిగా కట్ట నాగభూషణాచారి ఎన్నికయ్యారు. అసోసియేషన్ సమావేశం జమ్మికుంట చాణక్య డిగ్రీ, పిజి కళాశాలలో ఏర్పాటు చేశారు. జిల్లా వోపా అధ్యక్షుడు గద్దె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, గాలిపెల్లి బ్రహ్మాచారి, లింగన్నపేట సత్యం హాజరయ్యారు. సమావేశంలో వోపా హుజురాబాద్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్ట నాగభూషణాచారి, ప్రధాన కార్యదర్శిగా మునిగంటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడిగా డా.విజయగిరి తులసీదాసు, ఉపాధ్యక్షులుగా మామిడోజు సదానందచారి, తాటికొండ భద్రాచారి, కార్యదర్శులుగా వడ్లూరు సత్యనారాయణ, పెద్దప్యాట ఇందుమూర్తి, ఆర్థిక కార్యదర్శిగా శ్రీరంగు ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటికొండ శ్రీనివాస్, సలహాదారులుగా చిట్టిమల్ల మల్లిఖార్జున్, కట్ట రాజవీరాచారి, ప్రత్యేక ఆహ్వానితులుగా రాంపల్లి రాజయ్య, శ్రీరామోజు సందీప్, కార్యవర్గ సభ్యులుగా మునిగంటి సుధాకర్, మామిడోజు సత్యనారాయణ, ముత్తోజు బిక్షపతి, కలికోట జయప్రకాష్, విజయగిరి ఈశ్వరయ్య, పెద్దప్యాట సతీష్, ముడుపు రాజేష్, వల్లముపట్ల ఈశ్వరయ్యలు ఎన్నికయ్యారు. ఈ సంధర్బంగా హుజురాబాద్ వోపా నియోజకవర్గ అధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి సభ్యుడికి , జిల్లా నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వమే పూర్తి చేయాలి

కల్లెపల్లి అశోక్



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ :**గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిర్మించి అసంపూర్తిగా పనులు చేసి వదిలిపెట్టిందని, అట్టి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసిందని, కానీ లబ్ధిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అసంపూర్తి పనులపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని రాంపల్లి వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించడం జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు గత ప్రభుత్వ నిర్మించిన ఇండ్లను కూడా పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేదనీ,సుమారు ఒక లబ్ధిదారుడు డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో నివాసం ఉండాలంటే సొంతంగా సుమారు రెండు లక్షల 50 వేల వరకు డబ్బులు చెల్లించి ఇంటి పనులు చేపించుకోవాల్సి వస్తుందనీ, ప్రభుత్వం ఇండ్లను కేటాయించి దాంట్లో ఎటువంటి పనులు ఉన్న లబ్ధిదారుల సొంత డబ్బులతో చేయించుకోవాలని అధికారులు, నాయకులు చెప్పిన పరిస్థితి ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులు పూర్తిగా ఇంటి లోపల ఉండే విధంగా పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని, అట్లాగే రోడ్డు సౌకర్యం నీటి సౌకర్యం డ్రైనేజ్ సౌకర్యం కూడా పూర్తి స్థాయిలో పనులు చేయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణంలో నాణ్యత లోపించి ఇండ్లలోకి రాకముందే స్లాబ్ కు పగుళ్లు వస్తున్నాయనీ, ఫ్లోర్లో పగుళ్లు వస్తున్నాయని, అనేక సమస్య లు ఉన్న అధికారులు మాత్రం ఈనెల 30వ తేదీ వరకు ఇంటి లబ్ధిదారులు అందరు కూడా తమ ఇండ్లలో ఉండాలని, ఇంటిలో పనులు పూర్తి చేసుకోవాలనీ, లేకపోతే మీకు వచ్చిన ఇంటిని రద్దు ఇస్తామని హుకుం జారీ చేశారని, లబ్ధిదారునికి ఇల్లు ఇవ్వడానికి 10 సంవత్సరాలు గడిచిన పర్వాలేదు గానీ లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందక ఇంటి లో పనులు పూర్తికాక ఇంట్లోకి రావడానికి కొంత సమయం కూడా ఇచ్చే పరిస్థితిలో ఈరోజు ప్రభుత్వం లేనట్టుగా కనబడుతుందనీ, వెంటనే ప్రభుత్వం కూడా లబ్ధిదారులకు ఇంకా కాస్త టైం ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. ఇంటి పనుల కోసం లబ్ధిదారులు ఎంత అయితే డబ్బులు చెల్లించి పనులు చేయించుకుంటున్నరో ఆ డబ్బులు కూడా ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వమే మిగిలిన పనులను చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను పోగుచేసి పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్, అది కృష్ణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే గుర్తొచ్చేది రైతు సంక్షేమ ప్రభుత్వమని టిపిసిసి నాయకులు జువారి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య తో కలిసి ప్రారంభించారు. రైతుల అభ్యున్నతే ధేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని, కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ఐకెపి సిబ్బంది నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జగిత్యాల పట్టణ కార్యదర్శిగా భూమేష్

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా సమావేశంలో జగిత్యాల పట్టణ కార్యదర్శిగా వడ్లగట్ట భూమేష్, జగిత్యాల పట్టణ మాతృశక్తి ప్రముఖ్ గా విశాల లక్ష్మి , జగిత్యాల పట్టణ దుర్గ వాహని ప్రముఖ్ గా సాతారం పద్మ నియమించడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవి,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, జగిత్యాల పట్టణ అధ్యక్షులు జిట్టావేణి అరుణ్ కుమార్, జిల్లా సహ కార్యదర్శి గాజోజి సంతోష్, బజరంగ్ దళ్ నగర సంయోజక్ పాదం మహేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఫోటో జగిత్యాల రూరల్ 03

## ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

- పి.ఆర్.టి.యు , టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జీవో ఎంఎస్ నెంబర్ 25 తేదీ 12.08. 2021 ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యా పరంగా మరియు మీడియంల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని వారన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో మల్లాపూర్ నాయకులు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మెరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి వివేక్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని షేక్ పేటలో ప్రచారం నిర్వహించారు. పాల్గొన్న వారిలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి,వివిధ నాయకులు ఉన్నారు.